# ప్రైవేట్ యాప్‌ల ఆగడాలకు చెక్

- డ్రైవర్లే 'భారత్ ట్యాక్సీ' యజమానులు
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోదీ సర్కార్ అడుగులు
- భారత్ ట్యాక్సీతో రవాణా రంగంలో నవశకం
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర్ రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పస్తం సైదులు),ఫిబ్రవరి1:** రవాణా రంగంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ప్రైవేట్ అగ్రిగేటర్ల గుత్తాధిపత్యానికి కేంద్ర ప్రభుత్వం తెరదించిందని"భారత్ ట్యాక్సీ" రాకతో సామాన్య ప్రయాణికుడికి ఊరట, డ్రైవర్లకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతతో కూడిన ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా లక్షలాది మంది డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.

**కమీషన్ల భారం లేదు.. సర్జ్ ప్రైసింగ్ గోల లేదు:**

ప్రస్తుత ప్రైవేట్ క్యాబ్ సంస్థల తీరుపై వెంకటేశ్వర్ రావు నిప్పులు చెరిగారు.వర్షం పడినా,రద్దీ పెరిగినా సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా సర్జ్ ప్రైసింగ్ వసూలు చేయడం అన్యాయం.అటు డ్రైవర్ కష్టంలో 25–30 శాతం కమీషన్ల రూపంలో దోచుకుంటున్నాయి. వీటన్నింటికీ విరుగుడుగా'జీరో కమీషన్' మోడల్‌తో భారత్ ట్యాక్సీ రావడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు.

**అముల్ తరహాలో సహకార వ్యవస్థ:**

ఈ ప్రాజెక్టు కేవలం లాభాపేక్షతో కూడుకున్నది కాదు. అముల్ తరహాలో డ్రైవర్లే వాటాదారులుగా ఉండే సహకార (కో–ఆపరేటివ్) విధానం.ఇందులో డ్రైవర్లను 'సారథులు'గా గౌరవించడం మోదీ ప్రభుత్వానికే సాధ్యమైంది. ప్రయాణికులు చెల్లించే ప్రతి పైసా నేరుగా డ్రైవర్ ఖాతాకే చేరుతుంది.ఇది డ్రైవర్ల ఆర్థిక స్వయంప్రతిపత్తికి నిదర్శనం అని వెంకటేశ్వర్ రావు వివరించారు.

**పారదర్శక ధరలు:**

పీక్ అవర్స్‌లో కూడా అదనపు ఛార్జీలు ఉండవు.

**డ్రైవర్లకు సంక్షేమం:**

బీమా సౌకర్యం, వాహనాలపై ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం డ్రైవర్లకే సొంతం.

**డిజిటల్ విప్లవం:**


ఉమాంగ్, డిజీలాకర్ వంటి ప్రభుత్వ యాప్‌లతో అనుసంధానం.

**లక్ష్యం:**

2026 మార్చి నాటికి అన్ని మెట్రో నగరాల్లో, 2030 నాటికి దేశంలోని ప్రతి గ్రామానికి ఈ సేవలను విస్తరించడం.

**మోదీ మార్క్ పాలనకు ఇది నిదర్శనం:**

ప్రజల కష్టాలను అర్థం చేసుకునే నాయకుడు ఉంటే ఫలితాలు ఇలాగే ఉంటాయని ఆయన కొనియాడారు. మధ్యతరగతి ప్రయాణికుడికి తక్కువ ఖర్చుతో కూడిన సురక్షిత ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి కల్పించేలా భారత్ ట్యాక్సీని తీర్చిదిద్దిన ప్రధాని మోదీకి, కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షాకు దేశ ప్రజల తరపున పింగళి వెంకటేశ్వర్ రావు ధన్యవాదాలు తెలియజేశారు.



## Bharat Taxi A Game-Changer for

# Urban Mobility

- LPG National President PV Rao Hails PM Modi's Visionary Initiative

Tholi Aksharam/Correspondent) Pastham Saidulu),February1:

In a significant endorsement of the Government of India's latest push for cooperative-led economic growth, PV Rao, National President of the LPG Federation, has lauded the introduction of "Bharat Taxi" as a landmark step toward social equity and fair play in the transport sector. Speaking on the initiative, Rao described the platform as a thoughtful and forward-looking move under the leadership of Hon'ble Prime Minister Narendra Modi,noting that it successfully places the dignity of drivers and the welfare of citizens at the core of urban policy.

**Breaking the Monopoly of Private Giants:**

For years,the ride-hailing landscape has been dominated by private players like Ola and Uber.While they revolutionized accessibility, issues such as unpredictable surge pricing and high commission rates often reaching 25–30 percentage have left both passengers and drivers frustrated.Bharat Taxi is not just a technological platform; it is a principled mobility framework,Rao stated.By moving away from a purely profit-driven motive, the Government is restoring balance to an ecosystem that had become increasingly lopsided.

**The Cooperative Advantage:**

The "Bharat Taxi" model follows a unique cooperative structure where drivers are treated as shareholders and partners rather than mere service providers.Key pillars of this model include.

**Zero to Minimal Commission:**


Ensuring drivers retain the lion's share of their earnings. No Surge Pricing: Protecting passengers from erratic fare hikes during peak hours or bad weather.

**Sustainable Livelihoods:**

Providing financial security and insurance benefits to the 'Saarthis' (drivers).

**A Vision for Inclusive Growth:**

According to the National President, the initiative aligns perfectly with the broader 'Sahakar se Samriddhi' (Prosperity through Cooperation) mission. By integrating digital infrastructure with cooperative ownership, the government is setting a new global benchmark for the gig economy.This is governance guided by empathy, Rao added.It proves that economic reform and social justice can go hand-in-hand.We appreciate the Modi Government for this commendable initiative that harmonizes innovation with the public interest.



# డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు

- యువత ప్రాణాలను బలి తీసుకోవద్దు
- బిజెపి యువ నాయకులు రాచకొండ
- ఉప్పల్‌లో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి1:** ఉప్పల్ నియోజకవర్గం బీరప్ప గడ్డ పరిధిలో బిజెపి యువ నాయకులు రాచకొండ శివ ఆధ్వర్యంలో ఆదివారం డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ ఘనంగా జరిగింది.డ్రగ్స్ వద్దు – జీవితం ముద్దు అనే ప్రధాన నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది యువకులు,కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచకొండ శివ మాట్లాడుతూ..డ్రగ్స్ మహమ్మారి కారణంగా యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న వయసులోనే వ్యసనాలకు బానిసలై కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని వాపోయారు.దీనిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి గల్లీలో,ప్రతి కాలనీలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. యువత తమ శక్తిని నిర్మాణాత్మక పనులకు ఉపయోగించాలని, డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# తాళ్లపల్లి శ్రీలతకు వీరముష్టి వీరభద్రయ సంఘం మద్దతు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 1:** తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 1వ వార్డులోని లెనిన్ నగర వీరముస్తీ వీరభద్రేయ సంఘం మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ గా పోటీచేస్తున్న శ్రీలత రమేష్ గౌడ్ కు సంపూర్ణ మద్దతు పలికారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందిస్తూ సుమారు 100 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రావుల వీరయ్య,ఉపాధ్యక్షుడు కాటి ఎల్లయ్య, సారంగి రాజు,రమేష్,యాదగిరి,పద్మ, అంజమ్మ,చంద్రయ్య , వార్డు కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈదురు రేణుక,రమణ,చీకటి రమేష్ గౌడ్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్



**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన చిధిరాల కౌసల్య ( చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొమ్మటి యాదగిరి వారి అత్త )అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తకొండ రాజు ,కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ ,బత్తిని శ్రీధర్ దొమ్మటి సదానందం గోగులోత్ శివ బానోత్ వెంకన్న, పూజారి గోపాల్ పూజారి కట్టయ్య పిట్టల వేణు గునిగంటి శ్రీనివాస్ పిట్టల శ్రీను,కొంకల రవికుమార్, రేవంత్ దొమ్మటి అశోక్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు సిట్ నోటీసులను వ్యతిరేకిస్తూ...గంగన్నగూడెంలో బీఆర్ఎస్ ఆందోళన

- యూత్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిరసన.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ గంగన్నగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేసీఆర్‌పై సిట్ నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్ష నాయకులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు.నోటీసుల పేరుతో భయపెట్టే ప్రయత్నాలు చేస్తే సహించబోమని, తమ నాయకుడికి అండగా కార్యకర్తలంతా ఒక్కటై పోరాటం చేస్తారని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బాలరాజు, మాజీ యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, కుమ్మరి శ్రీనివాస్, అజయ్, శశి, శివ, కార్తీక్, యాదయ్య తదితర గ్రామ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆప్త మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 1: వెల్లంకి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన తమ మిత్రుడైన కీర్తిశేషులు నకిరేకంటి ధనంజయ కుటుంబానికి 16.500 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన 1999-2000 బ్యాచ్ తరగతి విద్యార్థులు.

## షాద్ నగర్‌లో గిరిజన సర్పంచులకు గిరిజన నాయకులు ఘన సత్కారం

- తండాల్లో నైపుణ్య విద్యకు గిరిజన నాయకులు పిలుపు
- గిరాయ గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి, హరినాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01: ఫరూక్ నగర్ మండలము గిరాయ గుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి, హరినాయక్ కి మరియు ఉప సర్పంచ్ రాజు నాయక్ కి షాదనగర్ నియోజకవర్గం లోని శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ మారెమ్మ యాడి ఆలయ ఆవరణలో గిరిజన నాయకుల ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గ అన్ని మండలాల లోనే గిరిజన సర్పంచులకు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హరే నాయక్ మాట్లాడుతూ గిరిజన తాండలలోనీ యువకులకి విద్యార్థిని విద్యార్థినీయులకు మొదటగా నైపుణ్య విద్యను అందించాలని తాండలలోని పిల్లలకు చెడు విన్యాసం వదిలి మంచి మార్గంలో నడిపించే ప్రయత్నం చేయండి అని విద్యా యొక్క ప్రాముఖ్యతను గుర్తించండి అని పిల్లలకు మంచి స్థాయికి ఎదగడానికి ప్రేరేపించాలని సూచించారు. ముఖ్య అతిథులు డాక్టర్ శివరామ్ నాయక్,డాక్టర్ చందూలాల్ రాథోడ్ ,డాక్టర్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు మంగులాల్ నాయక్ , రాజు నాయక్ , గోపాల్ నాయక్ , తావుర్యా నాయక్ , గిరిజన నాయకులు ప్రజలు యువకులు మరియు తదితరులు హాజరయ్యారు.

## నిరాశ కలిగించే నిర్మలమ్మ 9వ బడ్జెట్

- వంగూరి గంగిరెడ్డి.. షాద్ నగర్ విశ్రాంత ఉపాధ్యాయుడు.



తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 01: ప్రపంచ వ్యాప్త ఆర్థిక అనిశ్చితి ట్రంప్ అదనపు సుంకాలు రూపాయి విలువ పతనంఉపాధి లేమి ధరల పెరుగుదల అందరినీ ఆందోళనకు గురిచేస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే 9వ బడ్జెట్ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ తీరా చూస్తే బడ్జెట్ నిరాశ పరిచింది. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ లో పెద్దగా ప్రాధాన్యం లేదు. ముఖ్యంగా వేతనజీవులు విశ్రాంత ఉద్యోగులు ఆదాయపు పన్నులో స్టాండర్డ్ డిడక్షన్స్ పెంచకపోవడం పట్ల పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం 75వేలు ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ కనీసం లక్ష రూపాయలకైనా పెంచుతారనుకున్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగినా కూడా అదే కొనసాగించడం విడ్డూరం. క్యాన్సర్ మందుల పై పన్నులు తగ్గించడం వలన కొంత మానవత్వం చాటుకున్నారు.

# కెసిఆర్‌కు సీట్ నోటీసులపై గులాబీ దళం ఆగ్రహం...

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదు స్కాంల ప్రభుత్వం
- ప్రజల సమస్యలు కంటే కాంట్రాక్టర్ లబ్ధి మంత్రులు ఎమ్మెల్యేల పర్సంటేజ్ లకు ప్రాధాన్యత: ఏన్కూరు మండల నాయకులు





తొలి అక్షరం/ ఏన్కూర్ ఫిబ్రవరి 1: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సీట్ నోటీసులు జారీ చేయడంపై ఏన్కూరు బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపులు భాగంగానే ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ ఏన్కూరు మండలంలో భారీ ఎత్తున ర్యాలీలు చేసి నిరసన ప్రదర్శనలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 ఏళ్ల పాటు ప్రగతి పదంలో నడిపించి అభివృద్ధి లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ పేరు నిలబెట్టిన వ్యక్తి కెసిఆర్ శాసనసభలో హరీష్ రావు కేటీఆర్ కాంగ్రెస్ మంత్రులను, శాసనసభ్యులను చుక్కలు చూపించి వారు చేసే స్కామ్ ల గురించి నిలదీస్తున్నారని. కుట్రపూరితంగా సహించలేక సీట్ నోటీసులు జారీచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ఉడత ఊపులకు భయపడేది లేదు. ఎక్కడికి అక్కడ వారు చేసే అక్రమాలను ప్రజాక్షేత్రంలోనే సాక్షాధారాలతో నిరూపించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదు స్కాం ప్రభుత్వమని నిరూపిస్తాం. సీట్ నోటీసుల పేరుతో మోసపూరితమైన రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. రాజకీయ వేధింపులను ప్రజలంతా గమనిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు.

## రామన్నపేటలో నాలుగు కోర్టుల భవన సముదాయానికి శంకుస్థాపన

- ప్రజలకు అందుబాటులో న్యాయాన్ని తీసుకొచ్చే కృషి: జస్టిస్ పి శ్యామ్ కోసి కే శరత్








తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 1: రామన్నపేటలో నాలుగు కోర్టు ల భవన సముదాయానికి శంకుస్థాపన కార్యక్రమం జస్టిస్ పి శ్యామ్ కోసి కే శరత్ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రజలకు అందుబాటులో న్యాయాన్ని తీసుకొచ్చే కృషి చేస్తున్నామని ఆ విధంగా ఒక్కొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామని జస్టిస్ కూనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రామన్నపేటలో భవన సముదాయం త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. నిర్మాణం లో అనేక ఆటంకాలు ఉంటాయనించి వాటన్నిటినీ అధిగమించి పూర్తిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి విజయసేన్ రెడ్డి ,జస్టిస్ సృజన, కళాసికం, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ హనుమంతరావు ,ఎస్పీ అఖిలేష్,సీనియర్ సివిల్ జడ్జ్ సబిత, జూనియర్స్ వీల్ జడ్జ్ శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ న్యాయవాదులు యపల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్,కంపాటి యాదగిరి ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య,ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మోగులయ్య,జినుకల ప్రభాకర్, హను మంతు గౌడ్, ప్యానల్ లాయర్ మామిడి వెంకటరెడ్డి ఏజిపి సుక్క శ్రవణ్ కుమార్ బి అశోక్ కుమార్ జగతయ్య, డేవిడ్ బాలరాజు, శ్రీశైలం స్వామి రమేష్ అజీజ్ జితేందర్ తదితరులుపాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా చూస్తా: గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 1: రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో శివరాత్రి సందర్భంగా శంకర్ గుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులకు ఇబ్బంది కలుగకుండా గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించే పనులను, రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ఉపసర్పంచి నల్ల జయసుధ స్వామి, వార్డు మెంబర్లు కంబాలపల్లి సత్తయ్య, పుట్టల లక్ష్మమ్మముత్యాలు, కప్పల మంగమ్మ రాజు, మార్కెట్ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, సింగన బోయిన గణేష్ యాదవ్,సింగన బోయిన సత్యనారాయణ యాదవ్,మండల నాయకులు రాస వెంకటేశం, సెక్రటరీ రవ్వ నరసింహ, నక్క వెంకటేశం,సింగన భోయిన మల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం, గర్ధాస్ కరుణాకర్, వడ్లకొండ కిరణ్, పాలమాకుల మల్లేష్,గర్ధాస్ శ్రీకాంత్,బాలు ఈర్లపల్లి రమేష్, వెలిమినేటి నరేష్, జ్ఞానేశ్వర్ గ్రామపంచాయతీ సిబ్బంది అమినోద్దీన్ దొంత నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పార్థివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్

- నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 1: వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి సొంటిరెడ్డి యమున-రంజిత్ రెడ్డి, నానమ్మ అనారోగ్యం తో పరమపదించగా వారి పార్థివాదేహాన్ని సందర్శించి పుల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి చల్లా శ్రీపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునురి సాయికృష్ణ ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొనిజెటి బిక్షపతి సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి బాల్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 1: రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ విచారణకు ప్రభుత్వం పిలవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాజకీయ కక్షతో విచారణ పేరుతో వేధించడం తగదని కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఈ సీట్ విచారణ చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు వివిధ గ్రామాల సర్పంచులు కోనూరు సాయికుమార్ పులిపలుపుల వీరస్వామి మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు మిరియాల మల్లేశం గంగుల రాఘవరెడ్డి నక్క నరేందర్ నల్ల సైదులు నక్క రాములు బొడ్డుపల్లి రాజు మధ్య పూరి ఐలయ్య మేకల రాములు ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి నక్క రాంనర్సయ్య మాంద్ర ఉపేందర్ నోముల గణేష్ కల్లూరి నరేష్ గట్టు శేఖర్ వంగాల సాయికుమార్ కొనని అంజయ్య ఏసబోయిన బిక్షం ఎర్రబోయిన గోపాల్ కోనేటి యాదయ్య ఎర్రబోయిన సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## గ్యాంగ్యా తండా లో మంచినీటి సరఫరా కోసం బోరు మోటర్ సెట్టింగ్ చేసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ-శ్రీనువాస్



తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 1:వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మరియు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , ఆశీస్సులతో అనగా 01/02/2026 అదివారం చెరువుముందరితండా గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీనువాస్ 6వ, వార్డు (గ్యాంగ్య తండా)లో మంచి నీటి సరఫరా కోసం బోర్ మోటర్ ఫిట్టింగ్ చేయించడం జరిగింది.గాంగ్యా తండా ప్రజలు గ్రామ సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా వార్డ్ మెంబర్ పాల్తియ శంకర్, మూడ్ రాంబాబు, బాణోత్ శంకర్, అంగోతూ చందర్, వేణు ,బానోతు సురేష్ , అంగోతూ మాలమ్మ ,మంగమ్మా ,బానోతు జమ్మ, కాంతమ్మ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో షాద్ నగర్ అథ్లెటిక్స్ సత్తా

- నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026లో రెండు స్వర్ణాలు సాధించిన అందె సంగమేశ్వర్




తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01: రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్‌లోని పటేల్ సింథటిక్ స్టేడియం వేదికగా నిర్వహించిన 7వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీల్లో షాద్ నగర్ ప్రాంత వాసి అందె సంగమేశ్వర్ అద్భుత ప్రతిభను చాటుకున్నారు.జాతీయ స్థాయి మాస్టర్స్ కేటగిరీ పోటీల్లో పాల్గొన్న సంగమేశ్వర్,110 మీటర్ల హర్డిల్స్,400 మీటర్ల హర్డిల్స్,ఈ రెండు విభాగాల్లోనూ పోటీదారులను మట్టికరిపించి రెండు స్వర్ణ పతకాలు (గోల్డ్ మెడల్స్) సాధించి జాతీయ స్థాయిలో షాద్ నగర్ పేరు మారుమోగించారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన క్రీడాకారులతో జరిగిన ఈ మాస్టర్స్ నేషనల్ లెవెల్ పోటీల్లో, శారీరక దృఢత్వంతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సంగమేశ్వర్ విజేతగా నిలవడం ప్రత్యేకతగా నిలిచింది.వయస్సు అడ్డంకి కాదని, క్రమశిక్షణతో కూడిన సాధన ఉంటే ఏ స్థాయిలోనైనా విజయం సాధించవచ్చని అందె సంగమేశ్వర్ తన ప్రదర్శనతో నిరూపించారు.ఆయన సాధించిన ఈ ఘన విజయం యువ క్రీడాకారులతో పాటు మాస్టర్స్ విభాగంలోని అథ్లెట్లకు స్ఫూర్తిదాయకంగా మారింది.ఈ సందర్భంగా షాద్ నగర్ ప్రాంత ప్రజలు, క్రీడా ప్రేమికులు, మిత్రులు సంగమేశ్వర్‌ను ఘనంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కెసిఆర్ జోలికి ఖబర్దార్: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విలుచుకుపడ్డ బిఆర్ఎస్ శ్రేణులు

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు ఆధ్వర్యంలో: రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం!





**తొలి అక్షరం/మాడుగులపల్లి ఫిబ్రవరి: 1:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై మండలవ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటాయి. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు ముఖ్య నాయకులతో కలిసి ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేక ప్రజల దృష్టిని మలించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నోటీసులతో వేధిస్తోందని విమర్శించారు. ముమ్మాటికి ఇవి రాజకీయ కక్ష సాధింపులు అని పేర్కొన్నారు, మా అధినేత కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ అంటూ మండిపడ్డారు.కేసీఆర్ అంటే కేవలం ఒక వ్యక్తి కాదు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం. ఆయనపై చేయి వేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుంది అని నాయకులు హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిన నేతపై అక్రమ కేసులు బనాయించడం తగదని, వెంటనే నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, నిమ్మల నవీన్ రెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి ,రాయరాపు వెంకన్న, నాకేరకంటి రాబర్ట్, ఖాసీమ్, నన్నెబోయిన రమేష్, మారుతి వెంకట్ రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, మల్లేపల్లి వెంకన్న, బొబ్బలి శ్రీను, పుల్లెంల ఏడుకొండలు, పోలగాని కృష్ణయ్య, కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితర మండల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీలో తెలంగాణ జాగృతి రాజకీయ విస్తరణ

- డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థుల జాగృతిలో చేరిక
- కవిత అక్క చేతులమీదుగా కండువాలు, అయిదు వార్డులకు బీఫారాల పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 1:** తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్‌కు చెందిన మున్సిపల్ అభ్యర్థులను అధికారికంగా తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు.డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో, జాగృతి హన్మకొండ సీనియర్ నాయకులు జున్న రాజు యాదవ్, హన్మకొండ జిల్లా జాగృతి అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత అక్క స్వయంగా అభ్యర్థుల భుజాలపై జాగృతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం విశేషంగా నిలిచింది.అదేవిధంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని అయిదు వార్డులకు సంబంధించిన అభ్యర్థులకు బీఫారాలను కవిత అక్క చేతులమీదుగా అందజేశారు. ఈ పరిణామం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి బలమైన శక్తిగా నిలవబోతుందన్న సంకేతాన్ని ఇచ్చింది.

## యువతను మేల్కొల్పేలా కలం యుద్ధం చేయాలి

- జాతీయ సమైక్యత పురస్కార గ్రహీత దిర్శనం శంకర్‌కు వివేకానంద యూత్ ఘన సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి01:** యువతే దేశ భవిష్యత్తు.. వారు సన్మార్గంలో నడిస్తేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని వివేకానంద యూత్ అధ్యక్షుడు గొల్ల శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. యువతలో చైతన్యం నింపే కథనాలతో సమాజాన్ని మేల్కొల్పుతున్న జాతీయ సమైక్యత పురస్కార గ్రహీత, జర్నలిస్టు దిర్శనం శంకర్‌ను వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూడ నేటి తరం యువత మొబైల్ వ్యసనం, మత్తు పదార్థాలు, చెడు అలవాట్ల ప్రభావానికి లోనవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటువంటి పరిస్థితుల్లో మీడియా, రచయితలు సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత మరింత పెరిగిందన్నారు. సత్యం, సామాజిక బాధ్యత, దేశభక్తి, విలువలతో కూడిన కథనాలు యువతలో సానుకూల మార్పుకు దారి తీస్తాయని పేర్కొన్నారు. శంకర్ రచనలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు.అనంతరం దిర్శనం శంకర్ మాట్లాడుతూ... యువతలో చైతన్యం రగిలించడం తన కలం లక్ష్యమని స్పష్టం చేశారు. స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టే విధంగా ప్రతి యువకుడు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు.విలువలు, విజన్, విజయం యువత జీవితానికి మార్గదర్శకాలు.నా రచనలు ఎల్లప్పుడూ సమాజ ప్రయోజనాల కోసమే ఉంటాయి.చెడు వ్యసనాల నుండి యువతను దూరం చేసి సన్మార్గంలో నడిపే కథనాలతో సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, అనిమి అఖిల్ గౌడ్, మహేష్ యాదవ్, వినయ్ గౌడ్,శ్రీధర్ రెడ్డి నరేష్, ప్రదీప్, శ్రీశైలం, శివ, ప్రభాకర్ సందీప్, నరేష్ గౌడ్, వినయ్ రెడ్డి, మహేందర్, రమేష్ పల్లటి చెంద్రకాంత్ ,ఆంజనేయులు, మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నేహానికి సలాం: ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తొలి వసంతోత్సవం

**ఐక్యత చాటిన మిత్రబృందం.. ప్రజాప్రతినిధులకు అభినందనల నీరాజనం!**

**మామిడి తోటలో వెల్లివిరిసిన ఆత్మీయత.**

**సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఘనమైన పౌర సన్మానం.**

**సంఘం సభ్యుల పుట్టినరోజు వేడుకలతో డబుల్ సెలబ్రేషన్.**

**లక్ష్యం ఒక్కటే.. సంక్షేమ బాటలో అందరం!**

**"మనం సైతం.. సమాజం కోసం" అనే స్ఫూర్తితో ఏర్పడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్**




**తొలి అక్షరం/ఇనుగుర్తి ఫిబ్రవరి 1:** అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు గంజి కొమురారెడ్డి మామిడి తోటలో కన్నులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు జాటోత్ హరిచంద్ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. "ఒకరి కోసం అందరూ – అందరి కోసం ఒక్కరూ" అనేదే తమ అసోసియేషన్ పునాది అని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఆపదలో ఉన్నా ఒకరికొకరు వెన్నుముకలా నిలవడమే తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. **ప్రజల మన్ననలు పొందిన నేతలకు గౌరవం** సంఘం గర్వించదగ్గ రీతిలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను ఈ వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు. చీన్య తండ సర్పంచ్ జాటోత్ హరిచంద్, అయ్యగారి పల్లె సర్పంచ్ మలిశెట్టి శోభన్ సహా వార్డు సభ్యులు నూనావత్ యాకుబ్, లకావత్ రమేష్, ఎం. డి రహీం, మామిడి కిరణ్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. స్నేహితుల మధ్య ఇలాంటి గౌరవం దక్కడం తమకు మరింత బాధ్యతను పెంచిందని సన్మాన గ్రహీతలు పేర్కొన్నారు. **చిరస్మరణీయంగా పుట్టినరోజు వేడుకలు** వార్షికోత్సవ సంబరాలు జరుపుకుంటున్న వేళ.. సభ్యులు మలిశెట్టి రవి, ఎం.డి పాషాల పుట్టినరోజులు రావడం విశేషం. అందరి సమక్షంలో వీరిద్దరితో కేక్ కట్ చేయించి, స్నేహితులంతా హర్షధ్వానాల మధ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక సభ్యుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పింది. **తరలివచ్చిన ఆత్మీయులు** ఈ అద్భుతమైన వేడుకలో సంఘం గౌరవ అధ్యక్షులు లింగాల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి పింగిలి ప్రభాకర్, గౌరవ సలహాదారులు బైరి అశోక్లు ముందుండి నడిపించారు. ఉపాధ్యక్షులు మలిశెట్టి రవి, కూటికంటి మధు, మట్టపల్లి అశోక్, సహాయ కార్యదర్శులు సుంకరి రజిని, గుగులోత్ నరేందర్ తమ వంతు సహకారాన్ని అందించారు.కార్యక్రమ నిర్వహణలో ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీరామ్ చందర్, ఎం.డి పాషా, కార్యవర్గ సభ్యులు లకావత్ సంతోష్, మలిశెట్టి శోభన్, నునావత్ బాలు, బానోత్ రామన్న, రహీంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వీరితో పాటు సుమారు యాభై మంది సభ్యులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## వెలిజర్లలో కన్నుల పండువగా వెలిజర్లలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**శివ పార్వతుల దీవెనలతో సకల సర్వ విజయాలు ప్రాప్తి కలగాలి**

**గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 01:** వెలి జర్ల గ్రామంలో భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వెలుగులతో పరవశించింది.గ్రామంలోని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో శ్రీ శివపార్వతుల దేవాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, పడిపూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. ఈ దివ్యోత్సవాన్ని కనులారా వీక్షించి పుణ్యం పొందాలనే ఆకాంక్షతో వెలి జర్లతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తజనం భారీగా తరలివచ్చారు.ఉదయం నుంచి ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది. శివనామస్మరణలు, హరహర మహాదేవా నినాదాలతో గ్రామం మార్మోగింది.ఆలయాన్ని సాంప్రదాయ పుష్పాలంకరణలు, విద్యుద్దీపాల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేసిన మండపంలో శివపార్వతుల కళ్యాణ ఘట్టం భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది.వేదపండితుల వేద మంత్రోచ్చారణల మధ్య, మంగళవాయిద్యాల నడుమ జరిగిన శివపార్వతుల కల్యాణం దైవీయ వాతావరణాన్ని సృష్టించింది. పడిపూజ కార్యక్రమం భక్తుల్లో భక్తిభావాన్ని మరింత ఉద్దీపింపజేసింది.ప్రతి ఘట్టాన్ని భక్తులు తనివి తీరా దర్శించుకుంటూ... తమ కుటుంబ శ్రేయస్సు కోసం, సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. శివపార్వతుల చల్లని ఆశీస్సులతో వెలి జర్ల గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి,సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలతో ప్రార్థించారు.అలాగే గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, వాటితో పాటు సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా ప్రభుత్వపరంగా, వ్యక్తిగతపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా ముందుంటామని స్పష్టం చేశారు. గ్రామ ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.దైవ దర్శనానికి తరలివచ్చిన భక్తుల ఆకలి తీర్చేందుకు అన్నదాత సుధాకర్ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే నిజమైన సేవ అన్న భావనతో సుధాకర్ రెడ్డి చేపట్టిన ఈ స్వచ్ఛంద కార్యక్రమాన్ని భక్తులు ప్రశంసించారు.ఈ లోక కళ్యాణం లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్



**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**




**తొలి అక్షరం/ఉప్పల్ ఫిబ్రవరి 1:** ఉప్పల్ ( ప్రింట్ & ఎలక్ట్రానిక్ ) మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ ఎన్నికయ్యారు.ఉప్పల్ లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం , చంద్రమౌళి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షుడుగా వడ్డేపల్లి కిషోర్ , ప్రధాన కార్యదర్శి లుగా ఆనంద నర్సింహారెడ్డి , పెంబల్ల కుమార్, క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి , సలహదారులుగా కడారి బాలేశం , మాటూరి శ్రీనివాస్ , మచ్చ శ్రీహరి , కంచు శ్రీనివాస్ , డి సురేష్ , పారెల్లి సాగర్, ప్రెస్ క్లబ్ అధికార ప్రతినిధిగా ధూపాటి సురేష్, గౌరవాధ్యక్షులుగా ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పయ్యావుల సంతోష్ , డిప్యూటి జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు , ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్ , కందుకూరి ప్రశాంత్ , గోరుకంటి నరేందర్ , దొంతు స్టాలిన్ , కోశాధికారులు గా ఆర్ . యాదగిరి , సారా వెంకటేష్ గౌడ్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి లుగా పి.తిరుమల్ రెడ్డి , కొయ్యేడి కరుణాకర్ , ఇడపాక సురేష్ , దొడ్డి శోభన్ , శ్రవణ్ ,డి. మౌలాలి, జాయింట్ సెక్రటరీ లుగా దత్రపు దేవా , బల్ల సూర్యం , ప్రవీణ్ , కె. జీవన్ గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లుగా పబ్బు కిరణ్ , ఉపేందర్ , షేక్ పాషా , ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి.రాజు, విష్ణు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ వెంకట్ రెడ్డి , సోనిశ్రీ , ప్రసాద్ , చంద్రశేఖర్ , అరుణ్ , శ్రీకాంత్ , శ్రీధర్ , సిద్దు , జి.వెంకటేష్ , సి.చరేష్ , డి.శివ, డి . యం.మౌలాలి తదితరులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గా వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే, యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం తీసుకొచ్చేలా నూతన కమిటీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీ ఏర్పాటుతో ఉప్పల్ మీడియా వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, జర్నలిజం మరింత బలంగా ముందుకు సాగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

